శంభో మహాదేవ

ఆదాయం : 08

వ్యయం: 11

# రాశిఫలాలు

గౌరవం: 03

అగౌరవం: 03

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**కర్కాటకరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము బాగుంది. విద్యాసంబంధమైన విషయాలు విదేశీయాన సంబంధమైన విషయాలు, భూమి సంబంధమైన విషయాలు, గృహనిర్మాణ సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు, సానుకూల పడతాయి. శత్రువర్గం కొంత బలం పుంజుకోవడం ఇబ్బందికరంగా మారుతుంది. ఉన్నత స్థానాలలో ఉన్న వాళ్ళు స్నేహితులు మీరు నమ్మిన వాళ్ళు నమ్మకద్రోహం చేస్తారు. ఎవరిని నమ్మాలో ! ఎవరిని నమ్మకూడదో ! బేరీజు వేసుకోవడం కష్టతరం అవుతుంది. అత్యున్నత సాంకేతిక విద్యకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి (ఐ.ఐ.టి). విదేశాలలో ఉద్యోగ ప్రయత్నాలు చేసే వారికి అనుకూలం. గురుడు దశమ స్థాన లాభస్థాన సంచారం, శని చతుర్థ, తృతీయ సంచారం, రాహు,కేతువులు పంచమ, ఏకాదశ సంచారం, తదుపరి చతుర్థ, దశమ సంచారం, సూర్యచంద్ర గ్రహణాలు, గురు,శుక్ర మౌఢ్యములు ప్రధాన ఫలితాలు నిర్దేషిస్తున్నాయి. విదేశాలలో చదువుకోవాలనే మీ కోరిక అతికష్టం మీద నెరవేరుతుంది. ఈ రాశికి చెందిన భార్యాభర్తల మధ్య ఓర్పు, సహనం చాలా అవసరం. వివాదాలకు ఎంతదూరంగా ఉంటే అంత మంచిది. పరస్పరం అర్థం చేసుకునే పరిస్థితి నెలకొల్పుకోవాలి. భార్యాభర్తల మధ్య సంబంధాలను తెగదెంపులు చేసే వారు ఉంటారు. అలాంటి వాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి. స్టేషనరీ, రవాణా సంబంధమైన, ఆహార సంబంధమైన, అలంకార సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థికపరమైన అంచనాలు మీరు ఊహించిన దానికన్నా రెట్టింపు అవుతాయి. ఎంత ఆదాయం ఉన్నా కొన్ని సందర్భాలలో ఆర్థికంగా సర్దుబాటు చేసుకోవడానికి ఇబ్బందులు పడవల్సి వస్తుంది. స్త్రీలతో ఏర్పడ్డ విభేదాలు చాలా విషయాలలో వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. విభేదాలు సమసిపోవడానికి మీరు చేసే యత్నాలు ఫలించవు. లాయర్లకు, డాక్టర్లకు, పోలీస్ అధికారులకు వృత్తిపరంగా మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. కొన్ని విలువలకు కట్టుబడి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటారు. సనాతన ధర్మసూత్రాల పట్ల ఆకర్షితులవుతారు. వాటిని ఆచరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా, క్రమశిక్షణాయుతమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని నిశ్చయించుకుంటారు. ఆత్యంత సన్నిహితులతో తప్ప విందులు, వినోదాలు తగ్గిపోతాయి. మీలో వచ్చిన ఈ మార్పునకు కుటుంబ సభ్యులు సంతోషిస్తారు. కళాసాహిత్య రంగాలలో గట్టిగా కృషి చేస్తారు. పరిస్థితులను జాగ్రత్తగా అంచనా వేస్తారు. ప్రతికూల పరిస్థితులు దాపురించి వున్నాయని గ్రహిస్తారు. అందుకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకుంటారు. న్యాయం జరిగినా, అన్యాయం జరిగినా గౌరవం అయినా, అగౌరవం అయినా వినయంగా ప్రవర్తిస్తారు. పరిస్థితులు అనుకూలంగా లేని కారణం చేత మీలో ఈ పరివర్తన వస్తుంది. వ్యాపారంలో భాగస్వాములు మోసం చేస్తారు. నష్టాలు అంటగట్టకపోయినా లాభాలు మొత్తం తుడిచి వేస్తారు. సామాజిక పరిస్థితుల దృష్ట్యా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుంటారు. లోహపు వ్యాపారులకు, ఆహారధాన్యాల వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు, కాలం కలిసొచ్చే విధంగా ఉంది. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంటుంది. ఈ సంవత్సరము ఈ

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

రాశివారు పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బంది పడతారు. అందుకు సంబంధించిన చిక్కులు, వేధింపులు కొంతకాలం బాధపెడతాయి. చంద్రగ్రహణం సంభవించినప్పుడు విశేష జాగ్రత్తలు అవసరం. గ్రహణం కనిపించినా, కనిపించకపోయినా జాగ్రత్తలు తప్పని సరి. నౌకా ప్రయాణాలు, జలరవాణా లాభిస్తుంది. వివాహాది శుకార్యాలకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు విసుగుపుట్టిస్తాయి. చిన్నచిన్న కారణాలతో సంబంధాలు తప్పిపోయి దైవానుగ్రహం వల్ల మీ ప్రమేయం లేకుండానే ఆకస్మికంగా పెళ్ళి సంబంధం కుదురుతుంది. 10 రూపాయల ఖర్చు అయ్యే చోట రూ.20 ఖర్చు పెట్టి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. చార్టెడ్ అకౌంట్స్ వారికి ఈ సంవత్సరము బాగుంది. అయితే క్లయింట్స్ నిబద్ధత గురించి ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి చేయండి. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రొఫెసర్స్ వల్ల అన్యాయం జరుగుతుంది. రీవాల్యుయేషన్స్, రీకౌంటింగ్ లాభిస్తాయి. వీసా, స్టాంపింగ్‌కు వెళ్ళే వారికి అనుకూలమైన కాలం. పచ్చళ్ళు, తినుబండారాలు మొదలైన వాటికి మీ అభిరుచి ప్రకారం చేయించి బంధుమిత్రులు అందరికీ పంచుతారు. పూల మొక్కల పెంపకం పట్ల, తోటల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. నీళ్ళ వ్యాపారం బాగుంటుంది. సమాజంలో పేరు ప్రతిష్టలు కలిగిన రాజకీయ నాయకులతో సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. కులం వల్లగానీ, మతం వల్ల గానీ, వర్గం వల్లగానీ, ప్రాంతీయ తత్వ భావాల వల్ల గానీ, మీరు లబ్ది పొందుతారు. దీని ద్వారా గతంలో మీకు జరిగిన అన్యాయాన్ని పూడ్చుకోగలుగుతారు. స్త్రీ సంతానం వల్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ప్రతికూల గ్రహస్థితి కారణం చేత శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తారు. వీళ్ళలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. ఆశ్చర్యపోవడం మీ వంతు అవుతుంది. అయితే విమర్శలను పట్టించుకోకుండా నడుచుకుంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది. మీపై దుష్ప్రచారం చేసిన వారికి రావాల్సిన రాజకీయ పదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వాళ్ళందరికీ తెలిసి వస్తుంది. నిష్కారణమైన ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదు అనుకొని మీ ప్రతాపం చూపిస్తారు. ఒకానొక సందర్భంలో కొన్ని ఆహ్వానాలు మీకు వచ్చిన తరువాత నలుగురితో కలిసి వ్యాపారం చేసే కన్నా నాలుగు గేదెలను పెట్టుకుంటే మంచిదని భావిస్తారు. గతంలో ఎదురైన చేదు అనుభవాలే మీ భావానికి కారణం అవుతాయి. గతంలో మీ జీవిత భాగస్వామి పేరు మీద కొనుగోలు చేసిన భూమికి మంచిధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరే చోటు వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. దుష్ట స్నేహితుల బారి నుండి మీ వాళ్ళను రక్షించుకోవడానికి మీరు చేసే విశ్వ ప్రయత్నాలు మంచి ఫలితాలనిస్తాయి. మీ వృత్తిలో దురుసుగా మాట్లాడి చొరవగా చొచ్చుకు పోయే వ్యక్తుల వల్ల మీ ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉంది. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థిక సంబంధిత అంశాలపైన ఖరీదైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సందర్భాలలో కీలక స్థానంలో వున్న అధికారులు చెప్పుడు మాటలు విని మీ నుండి కనీస వివరణ కోరకుండా ఏకపక్ష నిర్ణయాలు చేస్తారు. లౌక్యంగా ప్రతిఘటించి వాస్తవాలు నిరూపించి మీ ప్రయోజనాలను మీ స్థానాన్ని కాపాడుకోగలుగుతారు. ప్రతికూలమైన కేతు గ్రహస్థితే దీనికి కారణం. కమర్షియల్ ఏరియాలో విలువైన షాపుగానీ,స్థలాన్ని గానీ కొనుగోలు చేయగలుగుతారు. మీ సన్నిహితులలో ఒకరు రాజకీయ సంబంధమైన విషయ వ్యవహారాలలో తన స్వల్ప ప్రయోజనాలకు ఆశపడి సామూహిక నష్టానికి దారితీసే పర్థితి కల్పిస్తారు. తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు కలిసి వస్తాయి. అన్నదమ్ముల మధ్య భేదాభిప్రాయాలు సమసిపోతాయి. ఆస్తి తగాదాలు ఓ కొలిక్కి

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

వస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి కొంత ఆందోళన ఎదరవుతుంది. విదేశాలలో నివసించే వారికి గ్రీన్ కార్డు లభిస్తుంది. కీళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. మీరు చేసిన పనుల తాలూకు ప్రభుత్వపరంగా రావాల్సిన బిల్లులు ఆలస్యం అవుతాయి. రియల్ ఎస్టేట్స్ రంగంలో వారికి మళ్ళీ మంచిరోజులు వస్తాయి. మీ వాక్ చాతుర్యం, శక్తి సామర్ధ్యాలు మంచి ఫలితాలనిస్తాయి. ధనం ఎంత వచ్చిన చేతిలో నిలవడం లేదనే దిగులు తీరుతుంది. నిల్వ ధనం ఏర్పడుతుంది. మీ వ్యసనాలను సమర్ధించుకునే ప్రయత్నాలు చేస్తారు. పగలు ప్రతీకారాలకు దూరంగా ఉంటారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోను అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన. మీ సన్నిహిత వర్గం స్నేహితులు మీ మాట వినకుండా దురాశకు పోయి నష్టపోతారు. మీ మాట విననందుకు వారిని కొంతకాలం దూరంగా ఉంచుతారు. చతుర్ధస్థానంలో ఉన్న శనివల్ల (అర్ధష్టపుశని) మీకు సంబంధంలేని విషయ వ్యవహారాలలో కొన్ని చికాకులు ఏర్పడతాయి. కొన్ని దిక్కుమాలిన విషయాలకు ప్రత్యక్షంగానీ గానీ, పరోక్షంగా గానీ మీరు బాధ్యత వహించాల్సి వస్తుంది. శక్తిసామర్ధ్యాలు లేని బలహీన వ్యక్తులు, ఎందుకు పనికిరాని వాళ్ళు రాజకీయ పరపతి వల్ల అర్హతలేని ప్రయోజనాలు పొందడం జరుగుతుంది. ఇది మీకు బాధ కలిగించే అంశంగా మారుతుంది. అత్యంత ఆశ్చర్యం కలిగించే విషయంగా కూడా మారుతుంది. నీతి,నిజాయితీ శ్రమ, సామర్ధ్యాలు, క్రమశిక్షణ, దైవ భక్తి అన్ని వ్యర్థమేను. కులమతాలు, కుళ్ళు రాజకీయాలు, అదృష్టాన్ని అవకాశాలని శాసిస్తున్నాయి. అన్న భావన మీలో కలుగుతుంది. ఈ కఠోరమైన వాస్తవం. మీ నిర్వేదనకు నిరాశకు దారి తీస్తాయి. శ్రమించిన వాడికి దొంగకు ఒకే విధమైన స్థానం, సన్మానం లభించడం మీరు సహించలేరు. కీర్తి ధనం పరిత్యాగం చేస్తారు. అసమర్ధులతో స్వార్ధపరులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళటమే మేలని గ్రహిస్తారు. అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి జీవించడం మీ వల్ల కాదని గ్రహిస్తారు. ప్రేమ వివాహాది విషయాలలో ఓర్పు వహించండి. మేలు జరుగుతుంది. ముందుగా ఏ విషయంలోనూ మీ అభిప్రాయాలకు తెలియకుండా ఎదుటి వాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పైఎత్తులు వేస్తారు. మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. మనోనిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు.

ఉద్యోగంలో స్థాన చలనం తప్పక పోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకోగలుగుతారు. కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించి కొన్నిగడ్డు సమస్యలను పరిష్కరిస్తారు. పంచమ స్థానంలో ఉన్న రాహువు వల్ల సంవత్సర ప్రథమార్ధంలో కొంత అప్రశాంతమైన వాతావరణం నెలకొంటుంది. సంతానం ద్వారా కొన్ని సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. జీవితభాగస్వామి ఆరోగ్యవిషయంలో మానసికమైన ఒత్తిడి తరచుగా విసుగు కలిగించవచ్చు. జాగ్రత్త వహించండి. డాక్యుమెంట్స్ బిల్లులు, డైరీలు లిఖిత పూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలున్నాయి. నిపుణులను సంప్రదించి కొనుగోలు చేయండి. కార్యాలయంలో పని చేయని సోమరిపోతులను ఉపేక్షిస్తారు. మీ నుండి తగిన దండన లభించక పోవుట పరోక్షంగా మీరు వాళ్ళను సమర్థించారన్న అపోహలు వస్తాయి. కుటుంబ వ్యవహారాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో ఒక్కసారిగా తొందరపడుట సరైన చర్యకాదు. అని మనస్సులో సర్ది చెప్పుకుంటారు. పలుకుబడి కలిగిన వారితో స్నేహాలు మరింత బలపడతాయి. పదేపదే స్నేహితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి రావడం చిరాకుగా మారుతుంది. గృహంలో ఈ విషయం పట్ల అశాంతి పెరుగుతుంది. ఎవరు ఎక్కువ,

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఎవరు తక్కువ తేల్చమని కుటుంబ సభ్యులు గొంతు మీద కూర్చుంటారు. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి, పునఃవివాహ ప్రయత్నాలు చేసే వారికి ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ఉద్యోగ ప్రాప్తి. ఈ రాశి వారు ఈ సంవత్సరము శక్తికంకణం ధరించడం చెప్పదగిన సూచన. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి.

**కర్కాటక రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము చాలా బాగుంది. ఒకటి రెండు విషయాలు మినహా మిగతా విషయాలు అనుకూలంగానే ఉన్నాయి. జీవితాశయం సాధించుకుంటారు. విద్య, వైజ్ఞానిక రంగాలలో రాణిస్తారు. యం.బి.ఏ. చార్టెడ్ అకౌంట్స్, ఏయిర్ హోస్టేర్స్, టీచర్స్, జ్యూడీషియల్ ఆఫీసర్స్ మొదలైనవన్నీ అనుకూలంగా ఉంటాయి. టి.వి. చలన చిత్ర పరిశ్రమల్లో ఉన్న వారికి అనుకూలం. కళా సాంస్కృతిక రంగంలో రాణిస్తారు. చాలా కాలంగా మరుగున పడిన మీ శక్తి సామర్థ్యాలు, ప్రతిభాపాటవాలు బయటప్రపంచానికి తెలుస్తాయి. ప్రతి విషయంలోనూ మీ అంచనాలు నిజమవుతాయి. మీ వ్యూహం ఫలిస్తుంది. అవివాహితులైన వారికి వివాహకాలం. కొందరికి విదేశీ సంబంధం కుదురుతుంది. సహోదర, సహోదరీ వర్గానికి విశేషంగా సహాయం చేస్తారు. సంపాదించిన ధనంలో కొంత భాగాన్ని భూముల మీద పెట్టుబడి పెడతారు. మోకాళ్ళనొప్పులు, ఇ.యన్.టి సమస్యలు కొంత బాధిస్తాయి. ఆత్మీయుల వల్ల మానసిక ప్రశాంతత లోపిస్తుంది. కొంతమంది వ్యక్తులతో విడిపోవడం అనివార్యంగా తోస్తుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. మీరు ఎంత శ్రమించినా వృద్ధుల, పెద్దల అభిమానాన్ని చూరగొనలేరు. వాళ్ళ అసంతృప్తిని మార్చలేరు. పోటీ పరీక్షలలో విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. ఇది జీవితంలో మరిచిపోలేని మధురానుభూతిగా మిగులుతుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. మానవీయకోణంలో మీ పరపతి ఉపయోగించి చాలా మందికి సహాయం చేస్తారు. అధ్యాత్మిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. శ్రద్ధగా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పెద్దల అనారోగ్యం కారణంచేత కొంత భావోద్వేగానికి లోనవుతారు. దొంగ స్వామీజీలను నమ్మి మోసపోతారు. సమాజంలో పేర్కొన్న అవినీతిని నిర్మూలించడానికి మీ వంతు కర్తవ్యం మీరు నిర్వహిస్తారు. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. లీజులు, కాంట్రాక్టులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలిస్తాయి. ఉద్యోగపరంగా కార్యాలయంలో వినూత్నమైన మార్పులు తెస్తారు. సోమరిపోతులకు స్థానం లేకుండా చేస్తారు. ధర్మానికి, అధర్మానికి జరిగి ఈ యుద్ధంలో మీరే విజయం సాధిస్తారు. భజన పరులను దూరంగా ఉంచుతారు. భార్యాభర్తల మధ్య సంబంధాలు సాధారణంగా ఉంటాయి. మీరు కోరుకున్న గ్రీన్ కార్డు లభిస్తుంది. తల్లిదండ్రుల పట్ల మీ ప్రేమాభిమానాలను చాటుకుంటారు. ఋణం తీర్చుకుంటారు. గతించి పోయిన వారి జ్ఞాపకాలు మిమ్ములను ఎంతగానో బాధిస్తాయి. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ప్రతిశుక్రవారం ఆరావళి కుంకుమతో, లక్ష్మీతామర వత్తులతో శ్రీమహాలక్ష్మీదేవిని పూజ చేయండి.


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


Copyright © 2012 mulugu.com All Rights Reserved